ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు పిలుపు

విశాలాంధ్ర -మధురవాడ: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు అవలంభి స్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసి స్తూ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 నుంచి సిపిఐ నిర్వ హించే ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు పిలుపునిచ్చారు. మధురవాడ సిపిఐ కార్యాలయం పోతిన సన్యాసిరావు భవనంలో బుధవారం జరిగిన సీపీఐ ఏరియా సమితి సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి నుంచి గ్రామాలలో ఉండే సమస్యలపై పాదయాత్ర చేయాలన్న భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి నిర్ణయం మేరకు ఈ పాదయాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మధురవాడ జాతీయ రహదారి నుండి నగరంపాలెం రహదారి ప్రారంభించి ఏళ్ళు గడుస్తున్నా పూర్తి చెయ్యకపోవడం రాష్ట్ర ప్రభుత్వం పనితీరుకి నిదర్శనం అన్నారు. స్వతంత్రనగర్, అయోధ్యనగర్, ద్రోణం రాజు కళ్యాణ మండపం వద్ద, పాత మధురవాడ సహా ఏరియాలో ఉన్న మంచినీరు ట్యాంకులు పాడైపోతున్నాయని వీటి స్థానంలో నూతనంగా ట్యాంకులు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ఎండి బేగం, జి వేళంగినిరావు, ఎంఎస్ పాత్రుడు, ఎవి అప్పారావు, బి కేశవయ్య, త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

గిరి యువత క్రీడల్లో రాణించాలి : ఎంపీపీ ఈశ్వరి

విశాలాంధ్ర -దుంబ్రిగూడ: గిరి యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక ఎంపీపీ బి ఈశ్వరి చెప్పారు. మండలంలోని సొవ్వ పంచా యితీలో బుధవారం ఎంపీపీ ఈశ్వరి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరత ధృడత్వంతోపాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల్లో యువతకు ప్రోత్సాహించేందుకు ఈ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, వైసిపి మండల అధ్యక్షుడు ఎస్ గోపాల్, ఆ పార్టీ నాయకులు బి సింహాచలం, పోతంగి వైస్ సర్పంచ్ ఎస్. జగ్గు నాయుడు, అశోక్ ,రాంప్రసాద్ గణపతి సునీల్ నర్సింగరావు వినోద్ మల్లేష్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ ఐటి కళాశాలలో త్రీడి ప్రింటింగ్ వర్క్ షాప్

విశాలాంధ్ర-ఆనందపురం: మండలంలో శొంఠ్యం నందు నడింపల్లి సత్య నారాయణ రాజు ఇంజనీరింగ్ కళా శాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఏప్రిల్ 4 నుండి 6వ తేదీ వరకు త్రీడీ ప్రింటింగ్ వర్క్ షాపులు జరిగాయి. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పి ఎస్ ఈ నవీన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో త్రీ డి ప్రింటింగ్ ఉన్నతస్థాయిని పొందాయని వివరించారు. దానికి సంబంధించిన అప్లికేషన్స్ కూడా భారీగా పెరిగే అవకాశం ఉందని ముఖ్యంగా హాస్పిటల్లో మానవ అవయవాలు మార్చే ప్రక్రియలో భాగంగా త్రీడి ప్రింటింగ్ అత్యవసరమని, ప్రస్తుతం ఇది సాధ్యం కానప్పటికీ టెక్నాలజీ అభివృద్ధి చెందుతూ ఉంటుంది కాబట్టి భవిష్యత్‌లో దీనికి మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందని వేగం సామర్థ్యం, సరళత, రాబోయే కాలంలో దీనికి ఆదరణ మరింత ఎక్కువగా పెరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో భాగంగా 50 మంది విద్యార్థులు పాల్గొని ఆధునికరణమైన నైపుణ్యతను అభ్యసించుటకు కృషి చేస్తున్నారని శిక్షణ ఇస్తున్న ప్రకాష్ డైనోపిటిఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ ఎం రాజు బాహుబలేంద్రుడిని నేషనల్ ఇనిస్ట్యూట్ టెక్నాలజీ పుదుచ్చేరి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజా మురుగదాస్ యాజమాన్యం ట్రెజరర్ కనకరాజు, సెక్రటరీ డాక్టర్ ఎన్ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర -గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ స్థానిక ఎన్ఎస్టిఎల్‌లో ఇండి యన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, విశాఖపట్నం, డి.ఆర్.డి.ఓ శాస్త్రవేత్త డి&ఈ లకై డైరెక్టరేట్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ప్రధాన కార్యాలయం ఆధ్వర్యంలో జనరల్ మేనేజ్‌మెంట్‌లో ఐదురోజుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్టిఎల్ సంచాలకులు డాక్టర్ వై శ్రీనివాసరావు కార్యక్రమానుద్దేశించి మాట్లాడుతూ సాంకేతిక బదిలీ డొమైన్‌లలో ఒక సంస్థ వినూత్న, విజయవంతమైన నిర్వహణ పద్ధతుల పాల్గొనేవారికి అందించిందన్నారు. వ్యక్తిగత, సంస్థా గత అభివృద్ధికి ఎంపికైన అంశాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రోగ్రామ్ డైరెక్టర్లు ప్రొఫెసర్ బి శ్రీరంగాచార్యులు, ప్రొఫెసర్ దీపికా గుప్తాలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో 20మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అవినీతి రహితంగా చేర్చడమే వైసీపీ ధ్యేయం

విశాలాంధ్ర-మల్కాపురం: జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మీ గడప గడపకు అవినీతి రహితంగా చేర్చడమే ధ్యేయం అని విశాఖ డెయిరీ చైర్మన్, సూక్ష్మ,చిన్న, మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేష(ఎంఎస్ఎం ఈడిసి) చైర్మన్ , సమన్వయకర్త విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఆడారి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం 63వ వార్డు పరిధి వార్డ్ ఇంచార్జ్ పీలకా రామ్ మోహన్ రెడ్డి, వార్డ్ ప్రెసిడెంట్ సోమాధుల సురేష్ ఆధ్వర్యంలో సచివాలయం నెంబర్: 1086321 ఏకేసి కాలనీ ఏరియా కి సంబంధించి. 60వ రోజు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సుమారుగా ది450 గడపలి లను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో 63వ వార్డు, ఇంచార్జ్ పీలకా రామ్ మోహన్ రెడ్డి ,వార్డ్ అధ్యక్షులు సోమాధుల సురేష్ గారు, పునుకు రమణ,శుక్ల శంకర్ ప్రసాద్, యలగాధ రాజు, కొట్నాన రవి, భానుజీ రావు, పుక్కల నిర్మలా ఆనంద్, సూరాడ పెంటారావు, జి.రమణమూర్తి, వి.నర్సింగరావు, వైసీపి ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు, యువత, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర -యస్. రాయవరం: మండల కేంద్రం యస్. రాయవరం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను జెడ్పీటీసీ కాకర దేవి ప్రారంభించారు. గంధామవాస్య సందర్భంగా స్థానిక యువకులు సహకారం తో కర్రి రాజీవ్ గాంధీ జ్ఞాపకర్థం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో 30 జట్టులు అనకాపల్లి, యలమంచిలి, పాయకరావుపేట, నక్కపల్లి తదితర ప్రాంతాల నుంచి రవడం జరుగుతుంది. కార్యక్రమంలో సర్పంచ్ భూపతి అప్పారావు, ఎంపిటిసి భైపా శ్రీనివాసరావు, మండల వైసీపీ కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లక్కోజు ఆదిమూర్తి, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు కర్రి శేఖర్, పితాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్య భక్తులకే పెద్దపీట

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి కొట్టు సత్యన్నారాయణ, కమిషనర్ హరిజవహర్‌లాల్ దర్శించు కున్నారు. ఆయనకు ఏఈఓ వై.శ్రీని వాసరావు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆయన విలేక రులతో మాట్లాడుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేక సమేశం ఏర్పాటు చేశామ న్నారు. ఈనెల 23న జరుగనున్న చందనోత్సవంకు వచ్చే భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలుగకుండా, ముఖ్యంగ సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లుచేయమని ఆదేశించా మన్నారు. అనంతరం నిజరూపా దర్శనం(చందనోత్సవం) కు సంబందించి ఏర్పాట్లను కార్యనిర్వాహణాధికారి (ఇంచార్జ్) ఆద్ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, పోలిస్ కమీషనర్ శ్రీకాంత్ జేసీ విశ్వనాథ్, డీసీపీలు సునీల్ సుమిత్ గార్గ్, ఆనంద్‌రెడ్డి ఇతర పోలీసు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు సింహాచలం ఈవో వి త్రినాధరావుతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను పలు ప్రాంతాల్లో పరిశీలించారు. తొలుత వీరంతా కళ్యాణ వేదిక వద్దకు చేరుకొని క్యూలైన్ల మార్గాలు, భక్తులు వాహనాలు పార్కింగ్ ఇతర సదుపాయాల కోసం ఉత్సవ మాస్టర్‌ప్లాన్‌పై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఉచిత దర్శనం 300, 1000, 1500 క్యూ లైన్లపై ఈఓ త్రినాధరావు, ఈఈ శ్రీనివాస రాజులను అడిగి తెలుసుకున్నారు. ఈఈ శ్రీనివాసరాజు వీరికి వివిధ క్యూలైన్లు చూపించారు. అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని దేవస్థానం అధికారులు కి కలక్టర్ సూచించారు.

ప్రభుత్వం మామిడి, జీడి రైతులను ఆదుకోవాలి

ఏపీ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఏపీ రైతుసంఘం, అనకాపల్లి జిల్లా జనరల్ బాడీ సమావేశం బుధవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని క్రిష్ణా ప్యాలెస్‌లో గోలకొండ నూకినాయుడు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముందుగా బాబు జగజ్జీవనరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి.ప్రసాద్ ఆధ్వర్యంలో తాత్కాలిక నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రెడ్డిపల్లి అప్పలరాజు, ఉపాధ్యక్షులుగా గొల్లు గురుబాబు, వేచలపు కాసుబాబు, మాకిరెడ్డి రాజుబాబు, ప్రధాన కార్యదర్శిగా గొల్లు మాణిక్యం, సహాయ కార్యదర్శులుగా మర్రిబాబులు, కోరిబిల్లి శంకర రావు, రౌతు రామచంద్ర రావు, కోశాధికారిగా కామిరెడ్డి లక్ష్మీ, జిల్లా సమితి సభ్యులుగా పోతురాజు, మళ్ల మాధవరావు, మర్రి అప్పలనాయుడు, అచ్యుతరావు, రాజాబాబు, రావాడ వరహాలు, శాశ్వత ఆహ్వానితులుగా మేకా సత్యనారాయణ, గోలకొండ నూకినాయుడు, కార్యక్రమంలో సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ, జిల్లా సహాయ కార్యదర్శులు మాకిరెడ్డి రామునాయుడు,రాజాన దొరబాబు. రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావు జగ్గారావు,వ్య.కా.సం. జిల్లా ఉపాధ్యక్షులు వెలుగుల అర్జున్ రావు, జిల్లా నలుమూలల నుండి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్115వ జయంతి

విశాలాంధ్ర-ఆనందపురం: భారత తొలి దళిత ఉపప్రధాని,స్వర్గీయ శ్రీ డా,, బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి కార్యక్రమంలో భాగంగా, భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో వేములవలస, వెల్లంకి, గ్రామంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు,బిజేపి కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు రూపకులా విశాలాక్షి ట్రస్ట్ చైర్మన్ రూపకుల రవి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జీవిత విశేషాలు గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ

విశాలాంధ్ర-విశాఖ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమంపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంవహిస్తోందని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ విమర్శించారు. విశాఖ మహేశ్వరి బిల్డింగ్ వరంజి మేస్త్రి అండ్ కార్మిక సంక్షేమ సంఘం (ఏఐటీయుసి) రవీంద్రనగర్ ఏరియా కమిటీ జనరల్ బాడీ సమావేశం కోరాడ సంతోష్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ రవీంద్ర నగర్ బస్ స్టాప్ వద్ద యూనియన్ జండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా కార్మికుల పోరాటాల ఫలితంగా బిల్డింగ్ వరంజి కట్టే కార్మికులతో పాటు నిర్మాణరంగంలో పనిచేసే కార్మికులందరికీ నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేయాలని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ నిధులను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని విమర్శించారు. చట్టాలను ఉల్లంఘిస్తూ కార్మిక ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై న్యాయస్థానం ద్వారా పోరాటం చేస్తున్నామని చెప్పారు. మరో వైపు నుండి అన్ని జిల్లాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేయడం కోసం సన్నద్ధమవు తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ విశాఖ జిల్లా వరంజి కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పి సాయిబాబా, ప్రధాన కార్యదర్శి గండ్రెడ్డి సతీష్, నక్క సంతోష్, కోరాడ సంతోష్, ఎస్.గంగ నాయుడు, గారి బంగారు, నాయుడు, డి.లక్ష్మణ్, కె. శివ, కె.భాస్కర్, కె.మోహన్ బి.నాగరాజు, వి.జనార్ధన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా 3వ విడత వైయస్సార్ ఆసరా : ముత్తంశెట్టి

విశాలాంధ్ర-పద్మనాభం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న 3వ విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం పద్మనాభం మండలంలో మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యం గా విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా ముందుగా బాబు జగజ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. మహిళలు అభివృద్ధి కి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేసి జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించారు. డ్వాక్రా సంఘం ఏర్పాటుచేసిన పలు రకాలైన స్టాల్స్ ను ముత్తంశెట్టి పర్యవేక్షించారు. మహిళలకై వైసిపి అందిస్తున్న పథకాలు అమలు పాలనపై లబ్దిదారు మహిళలు సంతోషాన్ని మాటల్లో వివరించారు. కార్యక్రమం ను ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు అభ్యున్నతికి చిత్తశుద్ధి బాధ్యత తో పలు సంక్షేమ పథకాలు అమలు చేసి వారికి పదవుల్లో కూడా సుముచిత స్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, మరలా ముఖ్యమంత్రి ని చేయడానికి మీవంతు కృషి అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలం లో 1186 సంఘాలకు గానూ 12575 లబ్ధిదారులకు 10,99,66,113 కోట్ల రూ చెక్కును లబ్దిదారులకు అందించారు. కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు మండలం వైసిపి శ్రేణులు లబ్దిదారులు ప్రజలు పాల్గొన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయం ప్రారంభోత్సవం లో అవంతి పద్మనాభం మండలం లో నూతనంగా అభివృద్ధి చేసిన మండల విద్యాశాఖ కార్యాలయం, ప్రజా వైద్యశాలను ముత్తంశెట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండలం వైసిపి శ్రేణులు పాల్గొన్నారు

కళాశాలలో విద్యార్థులపై ఎస్ఐ దాడి

- విద్యార్థినిలు, మహిళా సిబ్బంది సమక్షంలో భూతు పురాణం
- అడ్డొచ్చిన ప్రిన్సిపాల్ పై సైతం దాడి

ఎస్సైను సస్పెండ్ చేయాలని కళాశాల యాజమాన్యం డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో– అనకాపల్లి: స్థానిక రామ చంద్ర థియేటర్ సమీపం లో గల చోడవరం బస్‌స్టాప్ జంక్షన్ వద్ద బాబు జగన్ జీవన్ రాయ్ జయంతి సందర్భంగా జరుగుతున్న కార్యక్రమం లో భాగంగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తి జై జనసేన అనడంతో పక్కనే ఉన్న దాడి వీరి నాయుడు కళాశాల కు చెందిన విద్యార్థి అని అనుమానించి ఎస్ఐ దివాకర్ యాదవ్ ఆ కళాశాలలోకి అక్రమంగా ప్రవేశించి నానా యాగి చేసిన సంఘటన బుధ వారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి కళాశాల యజ మాని, వైసిపి నాయకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ. ముందుగా జరిగిన సంఘటనపై విద్యార్థులు, వారి తల్లిదం డ్రులకు క్షమాపణ చెప్పారు. కళాశాల ఎదురుగా జరిగిన బాబు జగన్ జీవన్ రాయ్ జయంతి వేడుకల్లో కలెక్టర్, మంత్రి, జేసీ పాల్గొన్న కార్యక్రమంలో ఎవరో విద్యార్థి జై జనసేన అని అన్నారని దీంతో మా కళాశాలలోకి ఎస్సై దివాకర్ అక్రమంగా ప్రవేశించి దొరికిన విద్యార్థులను దొరికినట్లుగా కొడుతూ, విద్యార్థినిలు, మహిళా సిబ్బంది ఉండగానే బండబూతులు తిడుతూ, అడ్డొచ్చిన ప్రిన్సిపాల్ సైతం కొట్టి వీరంగం సృష్టించారని ఆరోపించారు. చట్టాలు కాపాడాల్సిన పోలీసులే ఆ చట్టాలను ఉల్లంఘించి ప్రిన్సిపల్ అనుమతి లేకుండా కళాశాలకు ప్రవేశించడం దారుణం అన్నారు. దివాకర్ ఎస్ఐపై ఇప్పటికే అనేక ఫిర్యాదులు ఉన్నాయని, సామాన్య ప్రజలపై చాలా దురుసుగా ప్రవర్తిస్తాడనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే ఎస్సైను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సై కళాశాలలోకి అక్రమంగా ప్రవేశించి విద్యార్థులపై దాచేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. యాజమాన్యం వాటిని విడుదల చేసింది.

జనసేన అంటే అమర్ కి ఎందుకు అంత భయం : భాస్కరరావు

జనసేన అంటే మంత్రి గుడివాడ అమర్ నాథ్‌కు ఎందుకంత భయమని అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కరరావు అన్నారు. విద్యార్థులు జై జనసేన అని నినాదాలు చేసినందుకు కలెక్టర్, జేసీ స్థాయి అధికారుల సమక్షంలోనే మంత్రి అమర్ పోలీస్ ఎస్ఐ దివాకర్ ని ఆ విద్యార్థుల సంగతి చూడమని పంపిస్తే కనీసం సంస్కారం లేకుండా ఎస్ఐ ఆ కళాశాల భవ నంలోకి ప్రవేశించి జై జనసేన అని నినాదాలు చేసిన విద్యార్థుల ను జుత్తు పట్టుకుని ఈడ్చుకెళ్ళి పచ్చి బూతులు తిడుతూ వారిని చితకబాదడం దారుణమని అన్నారు. ఇదొక కుట్రపూరితమైన చర్య గా భావించవచ్చని అన్నారు. విద్యార్థులపై దాడి చేసిన ఎస్ఐ దివాకర్ ని తక్షణమే సస్పెండ్ చేసి అతని చేత విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పిరికిపంద చర్యలను అమర్ మళ్ళీ పునరావృతం చేసినా, జనసైనికుల జోలికి వచ్చినా అమర్ అనకాపల్లి లో తిరగలేని పరిస్థితులు ఏర్పడుతాయి అని హెచ్చరించారు.

అరకు అసెంబ్లీ టికెట్ పై గురిపెట్టిన సమార్ధి భాస్కర్

ప్రతిపక్షాల పార్టీల నుండీ అందుతున్న ఆహ్వానాలు

విశాలాంధ్ర-అరకులోయ: అరకు లోయ నియోజకవర్గంలో సమర్ది భాస్కరరావు పేరు తెలియని వారే లేరంటే అతిశయోక్తి కాదేమో... మండలంలో పెద్దలబుడు పంచాయితీ పానిరంగిని గ్రామానికి చెందిన సమర్ది భాస్కరరావు రాజకీయంలో ఏదైనా సాధించాలి, ఉన్నత స్థానానికి ఎదగాలి, ప్రజలకు సేవ చేయాలి అనే ఆలోచనతో ఉండే వ్యక్తి ఆలోచనకు తగినట్టుగానే గతంలో ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొంది తన సెగ్మెంట్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అంతేకాక తదుపరి ఎన్నికల్లో తాను పోటీ చేయకుండా తన భార్యను బరిలోకి దింపి ఎంపీటీసీగా గెలిపించుకున్నారు. అలాగే మరో దశ ఎన్నికల్లో తన కుమార్తెను కూడా ఎంపీటీసీ ఎన్నికల బరిలో నిలిపి గెలిపించుకున్నారు. ప్రజలకు తమ కుటుంబం అంతా సేవ చేయాలనే సంకల్పంతో ఉన్న ఆయన అధికారంలో ఉన్న వైసీపీలో చేరారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవి బాబుకు అత్యంత ఆప్తుడుగా ఉన్న సమర్ది భాస్కర్ దృష్టి ఇప్పుడు కొద్ది నెలల్లో జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై పడింది. అరకులోయ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఇక అంతటితో ఆగక గత కొన్నేళ్లుగా తనకున్న రాజకీయ పలుకుబడి ప్రముఖుల పరిచయాలు ఇతర అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకోవాలనుకున్నారు. అరకు నియోజకవర్గంలో సమార్ధి భాస్కరరావుకు ఉన్న పేరు ప్రఖ్యాత పలుకుబడిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే కొన్ని ప్రతిపక్ష పార్టీలు తమ పార్టీలో చేరవలసిందిగా ఆహ్వానాలు పంపాయి. అయితే భాస్కరావుకు తనకున్న బలం బలగంపై ఉన్న నమ్మకంతో ఇంతవరకు ఏ పార్టీ వాళ్ళతో చేరుతానని చెప్పలేదు. ప్రస్తుతానికి అయితే వైసీపీ జెండాతోనే కొనసాగుతున్న సమర్ది భాస్కర్‌రావుకు వచ్చే ఎన్నికల్లో అదృష్టం వరించి ముఖ్యమంత్రి జగన్ ఆశీస్సులు లభించి అరకులోయ నియోజకవర్గ టికెట్ లభిస్తే ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని నియోజకవర్గమంతా చర్చించు కుంటున్నాయి ఇదిలా ఉండగా సమర్ది భాస్కర్ చాప కింద నీరుల నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ముమ్మర పర్యటనలు జరిపి తనకు ఓ కేడర్ ను రూపొందించుకున్నట్లు తెలుస్తుంది. ఆ క్యాడరే తన గెలుపుకు సైనికుల పనిచేస్తారని సమర్ది భాస్కర్ అంటున్నారు. అయితే ఇక్కడ ఒక సందేహం కొంతమంది నుండి వినిపిస్తుంది సమర్ది భాస్కర్ టిడిపి ఆహ్వానించిందా, జనసేన పార్టీ స్వాగతం పలికిందా, ఇతర ఏ పార్టీలైనా ఆహ్వానాలు పంపయా అని చర్చలు ఇక్కడ నిరంతరం కొనసాగుతూనే వస్తున్నాయి. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ పై గురిపెట్టిన భాస్కర్ తూట ఎవరిని గాయపరుస్తుందో వేచి చూడాల్సిందే.

వాడవాడలా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : భావితరాల దళితుల కోసం ఎన్నో సంక్షేమ ఫలాలను అంధించేందుకు కృషి చేసిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలక్టరు డా ఎ.మల్లిఖార్జున తెలిపారు. డా. బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం బీచ్ రోడ్డు లో విశాఖ మ్యూజియం వద్ద గల డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జన, జేసీ కె.ఎస్.విశ్వనాధన్, నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుబద్ర, రెల్లి కార్పోరేషన్ చైర్మెన్ వి.మధుసూదనరావు, డిప్యూటీ మేయర్ కె.సతీష్ లతో కలసి పూలమాలాంకరణ చేసారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ దళిత వర్గాల ఆశాజ్యోతి, సమతావాధి, అయిన డా. బాబు జగ్జీవన్ రామ్ దేశ ఉప ప్రధాని వరకు ఎన్నో పథవులు అలంకరించి దేశానికి ఎన్నో గణవిజయాలు సాదించిన మహెూన్నత వ్యక్తి అన్నారు కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.శ్రీనివాసమూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, ఆర్డిఒ హస్సేన్ సాహెబ్, బిసి సంక్షేమ శాఖ ఇడి శ్రీదేవి, జివియంసి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

ఈపీడీసీఎల్ లో : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సంస్థ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సంస్థ డైరెక్టర్లు డి చంద్రం, ఎ వి వి సూర్యప్రతాప్ లు నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ లు ఎ రవికుమార్, బి రామచంద్రప్రసాద్, ఎం రామకృష్ణ, ఎం రవీంద్ర, జనరల్ మేనేజర్ లు సంస్థ కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ జగ్జీవన్ రామ్ మహోన్నత నాయకుడు

మంత్రి జి.అమరనాథ్, కలెక్టర్ రవి పటాన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: మాజీ భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశం గర్వించదగ్గ మహెూన్నత నాయకుడని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, కలెక్టర్ రవి పటాన్ శెట్టి అన్నారు. జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా నగరంలోని నెహ్రూ చౌక్ దగ్గరలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేశారు. మంత్రి మాట్లాడుతూ. దళితుల హక్కుల సాధనకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ దళితుల అణచివేత పై ఆయన పోరాటం చేశారని చెప్పారు. ఆయన ఆశయాలను మనందరం ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గుండాల వద్ద గల జీవీఎంసీ సచివాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి ఉత్సవాలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. జేసీ కల్పనా కుమారి మాట్లాడుతూ వ్యవసాయ మంత్రిగా రవాణా మంత్రి గా ఆయా శాఖల ఆధునీకరణ చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చారని చెప్పారు. కార్యక్రమాల్లో వైస్ జడ్పీపి బీవీ సత్యవతి, డిఆర్ఓ పి. వెంకటరమణ, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కే.అప్పారావు, ఎం అప్పలరాజు, ఆర్. మధుబాబు ప్రసంగించారు. నర్సీపట్నం ఎస్సీ బాలికల వసతిగృహం, కసింకోట సమగ్ర సంక్షేమ వసతి గృహ బాలికలు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో డి.ఎస్.పి మల్ల మహేష్, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు అజయ్ బాబు, ఏ టి డబ్ల్యూ ఓ శిరీష, ఎంపీపీ గొర్లి సూరిబాబు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు ఏడుగులు జంక్షన్ లో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బాబుజాగ్జీవన్ 116జయంతి సందర్భముగా బుధవారం పార్లమెంట్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడువూరుకుటి డేవిడ్ బాబు జగ్జీవన్ విగ్రహానికి పూలమావేసి, మాట్లాడుతూ భారత దేశంలో సమా సమాజం స్థాపన కై కృషిచేస్తూ దేశానికి ఉప్పప్రధానిగా మరియు కార్మిక శేఖమంత్రిగా చేసి దేశ భవిష్యత్తు యువతకై ఎన్నో ప్రణాళిక చేసినా మహానుభావుడు అని అందుకు ఆయన మార్గమే మనకు మార్గదర్శమని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో 61వ వార్డ్ ప్రధాన కార్యదర్శి జయశంకర, జాన్, సాల్మన్, తదితరులు పాల్గొన్నారు

పాయకరావుపేట: బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పాయకరావుపేట తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో విగ్రహ దాత జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ చిక్కాల రామారావు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మండలం లోని గుంటపల్లి, అరట్లకోట, పెదరామభద్రపురం గ్రామాలలో జరిగిన జయంతి వేడుకల్లో జనసేన నాయకులు గెడ్డం బుజ్జి బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మంగవరం గ్రామంలో బాబూ జగ్జీవన్ రావ్ విగ్రహానికి పిసిసి డెలికేట్ జగతా శ్రీనివాస్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని చిత్ర మందిర్ థియేటర్ వద్ద ఎమ్మార్పీఎస్ నాయ కులు ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

గాజువాక సిటీ : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో పెదగంట్యాడ జంక్షన్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయం తి కార్యక్రమాన్ని నిర్వహించారు, ముఖ్య అతిథులుగా గాజువాక నియోజవర్గ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య విచ్చేసి బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గారి చేతులమీదుగా 100 మంది నిరుపేదలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది, అనంతరం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డా. బాబు జగజ్జీవన్ రామ్ సమాజంలోని అసమానతలను తొలగించడానికి కృషి చేసారని, కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టి, రోజుకు పన్నెండు గంటల పని సమయాన్ని ఎనిమిది గంటలకు తగ్గించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు గంట్యాడ గురుమూర్తి, గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిప్పల దేవన రెడ్డి, మారుపూడి పూడి పరదేశి, గొందేసి మహేశ్వర్ రెడ్డి , వై.మస్తానప్ప కాకినాడ అప్పారావు, గంట్యాడ పైడిరాజు, ములకలపల్లి గురుమూర్తి, పులి రమణారెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, ఎల్లబిల్లి వెంకటరమణ , ములకలపల్లి వెంకటేష్, టేకేటి శ్రీను , గంట్యాడ పైడిరాజు, కాకినాడ పెంటారావు, అంజూరి దీపక్, వెంపాడ అప్పారావు, వంగలపూడి శ్రీను, టేకటి అప్పారావు, వనజాక్షి, వంగలపూడి దుర్గారావు,గంట్యాడ పైడికొండ, పెదపూడి ఈశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

జగజ్జీవన్ రామ్ ఆశయసిద్ధికి కృషిచేయాలి

విశాలాంధ్ర-మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి మల్కాపురం గ్రామ మండలి లో బుధవారం డాక్టర్ బాబు జగన్ జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా ఆయన ఫోటోకి సిపిఐ నాయకులు కాండ్రేగుల సత్యాంజనేయ, డిహెచ్‌పిఎస్ నాయకులు గుదాల రాంబాబు పూలమాలవేసి నివాళు లు అర్పించారు అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ భారతదేశానికి ఒక ప్రధానంగా చేసి భారత రాజ్యాంగానికి న్యాయం చేసిన మహానుభావుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకై పోరాడుదాం అని పిలుపునిచ్చారు ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ నూనెల సూరిబాబు గారు మగ్గం సత్యానందరావు మరియు డి హెచ్ పి ఎస్ నాయకులు ఈ కామేశ్వరరావు బి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

భీమిలి: భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు భీమిలి క్యాంపు కార్యాల యంలో స్వతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు మాట్లాడుతూ వెనుకబడ్డ కులాల వారికి చేయూతనిచ్చి వారి ఎదుగుదలకి అన్నివిధాలుగా కృషిచేసిన మహానుభావుడన్నారు. కార్యక్రమంలో మూడవ వార్డు వైసీపి నాయకులు వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ గుండాసు మధు నాయుడు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ అనపర్తి సూర్యప్రకాశరావు, ప్రధాన కార్యదర్శి అచ్చిబాబు, కొండ్రు రామసూరప్పుడు, చెల్లూరి గౌరినాయుడు, రాంభక్త ప్రభాకర్ నాయుడు, కుంకు పూడి ఎర్రిబాబు, కందివలస నరేంద్ర కుమార్, పాసి మధు, వాసుపల్లి హరిబాబు, ప్రగడ చంటి ,భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: భారతదేశ మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడు కలు నిర్వహించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ కార్యాలయం లో సబ్ కలెక్టర్ ఇన్‌చార్జి పిఓ వి అభిషేక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం అభ్యున్నతిలోకి తీసుకుని రావడానికి అలుపెరుగని పోరాటం చేసారని అన్నారు. సబ్ కలెక్టర్ , ఇన్‌చార్జి పి ఓ వి.అభిషేక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఎల్ డి ఎం రవితేజ, పౌర సరఫరాల డి ఎం బి. గణేష్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి. ఎస్. ప్రభాకరరావు, డి ఎస్ ఓ , ఎల్. అప్పారావు, కలెక్టర్ కార్యాలయం అధికారులు ఐటిడిఏ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఉక్కు పరిశ్రమలలో కండిషన్ మానిటరింగ్ కీలకం

గీతం లో టాటా స్టీల్ పరిశ్రమ ఉపాధ్యక్షుడు ప్రబల్ ఘోష్

విశాలాంధ్ర -మధురవాడ: ఉక్కు పరిశ్రమలలో ప్రమాదాలను నివారించడం, యంత్రాల పనితీరును సమీక్షించడం ద్వారా ఉత్పాదనకు ఏ విధమైన అంతరాయం కలగకుండా చూడటంలో కండిషన్ మానిటరింగ్ కీలక పాత్ర పోషిస్తోందని టాటా స్టీల్ పరిశ్రమ ఉపాధ్యక్షుడు ప్రబల్ ఘోష్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం మరియు కండిషన్ మానిటరింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా బుధవారం నిర్వహించిన డాక్టర్ వి.భుజగరావు ధార్మికోపన్యాసం కార్యక్రమంలో టాటా స్టీల్ ఉపాధ్యక్షుడు ప్రబల్‌ఘోష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. యంత్రాల దీర్ఘకాలిక పనితీరును మెరుగుపరచడానికి కండిషన్ మానిటరింగ్ అవసరమని తెలిపారు. పరిశ్రమలలోని విభాగాలను డిజిటలీకరించడం ద్వారా ఆయా విభాగాలలో యంత్రాల పనితీరుపై రోజువారీ సమాచారం లభిస్తుందని ఆడేటాను విశ్లేషించడం వల్ల రాబోయే ప్రమాదాలు ముందుగా గుర్తించి యంత్రాలకు మరమత్తు చేయవచ్చునన్నారు. యంత్రాల డిజైనింగ్‌లో మార్పులు చేసుకోవడానికి కండిషన్ మానిటరింగ్ ఉపయోగపడుతుందన్నారు. రాబోయే దశాబ్దం ఇండస్ట్రీ 5.0 దశలో ఐఓటి మరియు మిషన్‌లెర్నింగ్ పరిజ్ఞానం పరిశ్రమలను ముందుకు నడిపిస్తుందని దానికి తగ్గట్లుగా సాంకేతిక నిపుణులు సిద్ధం కావాలని సూచించారు. టాటా ఉక్కు పరిశ్రమలలో కండిషన్ మానిటరింగ్ కేంద్రం ద్వారా యంత్రాల పనితీరును ఏ విధంగా పరిశీలిస్తున్నది ఆయన వివరించారు. కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చి సెంటర్ ఛైర్మన్ డాక్టర్ వి.భుజంగరావు మాట్లాడుతూ పరిశ్రమలతో పాటు వివిధ రంగాలలో కండిషన్ మానిటరింగ్‌కు సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. పరిశ్రమలలోనే కాక రైల్వేలు, వైద్య ఆరోగ్య రంగంలో కండిషన్ మానిటరింగ్ వినియోగం పెరుగుతోందని తెలిపారు. యువ పరిశోధకులు వివిధ రంగాలలో కండిషన్ మానిటరింగ్ పై అధ్యయనాలు జరపాలని సూచించారు. తమ కిమ్స్ ఫౌండేషన్ అవయవ మార్పిడి సమయంలో దాత నుంచి స్వీకరించిన ఊపిరితిత్తులు వంటివి దీర్ఘకాలం సంరక్షించేలా నూతన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. కండిషన్ మానిటరింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, ఎన్ఎస్‌టిఎల్ అసోసియేట్ డైరక్టర్ డాక్టర్ గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఇండస్ట్రీ 4.0గా పేర్కొనే నాల్గవ పారిశ్రామిక విప్లవంలో కండిషన్ మానిటరింగ్ కేంద్ర బిందువుగా మారిందన్నారు. పరిశ్రమలతో పాటు వివిధ రంగాలలో కండిషన్ మానిటరింగ్‌కు సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. కండిషన్ మానిటరింగ్ సొసైటీ ఆఫ్ ఇండియాకు దేశ వ్యాప్తంగా 30 పరిశ్రమలు సభ్యత్వం కలిగి ఉన్నాయని, 500 మందికి పైగా పారిశ్రామిక నిపుణులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది ఎన్ఎస్‌టిఎల్ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా టాటా స్టీల్ పరిశ్రమ ఉపాధ్యక్షుడు ప్రబల్ ఘోష్ ను సన్మానించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్, బానుపవన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

గ్రామ దేవత ఘటాలు ఊరేగింపు

విశాలాంధ్ర-పెదగంట్యాడ: ఈ నెల 10 న జరగనున్న నెల్లిముక్కు గ్రామ పంచాయతీ 14 గ్రామాల ఆరాధ్యదేవత శ్రీ పెంటమంబ అమ్మవారి వార్షిక పండుగ మహోత్సవాలు సందర్భంగా పెదగంట్యాడ నిర్వాశిత కాలనీలో పండుగ సందడి నెలకొంది. శ్రీ పెంటమంబ ఆలయ సముదాయంలో గల కుంచు మాంబ,దుర్గాలమ్మ,, మహాశక్తి,పోలమ్మ, ఋలోకమ్మ, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు తో పాటు గ్రామాల్లో ఘటాలను ఉరేగిస్తూ భక్తులకు అమ్మవార్ల అనుగ్రహం కలిగిస్తున్నారు. పండుగలు సంధర్భంగా ప్రతిరోజు సాయం త్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు పులి రమణారెడ్డి,మహేశ్వర రెడ్డి,గొందేసి అప్పలరెడ్డి,సత్యరావు,యేల్లేటి శ్రీనివాసరావు, ముద్దుర్తి శ్రీరామ మూర్తి,దొమ్మేటి అప్పారావు, పిట్ట గురునాథ్, జె ఏ స్వామి, సుమన్, హరీష్,గణేష్ తదితరులు తెలిపారు.

సిపిఐ పాదయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-జికేవీధి: భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకు పాలకుల విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సీలేరు నుండి ప్రారంభమయ్యే సిపిఐ పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామస్థాయి సమస్యలు పరిష్కారం కొరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా ఆర్వీనగర్ నుండి సీలేరు మధ్య రహదారి శిధిలమై ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రతీ గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని, మారుమూల గ్రామాలకు తారు రోడ్డు సౌకర్యం కూడా కల్పించాలని, విద్య వైద్యం ప్రతి గ్రామానికి కల్పించాలని డిమాండ్ చేశారు

క్రాష్ సేఫ్టీలో స్కోడా స్లావియా 5 స్టార్స్ స్కోర్

విశాలాంధ్ర -విశాఖ సిటీ: ఇటీవల నిర్వహించిన గ్లోబల్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ క్రాష్ టెస్టలలో స్లావియా సెడాన్ 5 స్టార్స్‌లో పూర్తి 5-స్టార్‌లను స్కోర్ చేసిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్ర్ సోల్క్ వెల్లడించారు. స్కోడా ఆటో ఇండియా భద్రత క్రాష్-విలువైన పరాక్రమం పెరుగుతూనే ఉందన్నారు. ఇది గ్లోబల్ ఎంసీఏ పి ద్వారా ఇప్పటివరకు పరీక్షించబడిన అత్యంత సురక్షితమైన కారుగా స్లావియాను చేసిందన్నారు. భారతదేశానికి సురక్షితమైన కార్ల కారణాన్ని మరింతగా పెంచిందని, స్కోడా ఆటో భారతదేశం యొక్క ఏకైక తయారీదారుగా క్రాష్-టెస్టెడ్ కార్లను కలిగి ఇది పెద్దలు పిల్లల కోసం 5-స్టార్‌లను కలిగి ఉంటుందన్నారు. స్లావియా నిర్దేశించిన భద్రతా ప్రమాణాలపై కస్టమర్ల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని గ్లోబల్ ఎన్ సీఏపీ సేఫ్టీ టెస్ట్‌లో రెండవ ఇండియా 2.0 కారు - స్లావియా 5-స్టార్ రేటింగ్‌ను పొందిందని చెప్పారు.

ఉత్తరాంధ్ర టీడీపీ సమావేశానికి బయలుదేరిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-మాకవరపాలెం : విశాఖపట్నంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి మాకవరపాలెం మండలం నుంచి టీడీపీ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలువు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, మాజీ జెడ్పీటీసీ రుత్తల శేషుకుమార్, జోగుపాత్రుడు, దువ్వాసి వెంకటగిరి, పాశపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెదముషిడివాడలో ఆక్రమణలకు అడ్డేది

1)మార్కండేయనగర్ కాలనీ రక్షిత మంచినీటి ట్యాంక్ పక్కన జరుగుతున్న నిర్మాణం
2: విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో జరుగుతున్న నిర్మాణం

విశాలాంధ్ర-పరవాడ; పరవాడ మండలం పెదముషిడివాడలో ఆక్రమణలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఈ రెవెన్యూలోని ప్రభుత్వ స్థలాలు యధేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్నాయి. అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో కొందరు అక్రమార్కుల దాటికి విలువైన సర్కారు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. తహశీల్దారు కార్యాలయానికి అనేక పిర్యాదులు వెళ్తున్నప్పటికీ భూ ఆక్రమణలకు మాత్రం అడ్డుకట్ట పడలేదు. ప్రస్తుతం మార్కండేయనగర్ కాలనీ రక్షిత మంచి నీటి ట్యాంక్ సమీపంలో ఓ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. అలాగే స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో మరో నిర్మాణం జరుగుతోంది. గతంలో ఇదే ప్రాంతంలో పదుల సంఖ్యలో ఆక్రమణలు జరిగాయి. మిగతా ప్రభుత్వ స్థలాలపై కన్నేసిన అక్రమార్కులు బడాబాబులతో చేతులు కలిపి ఎలాగైనా ఆ స్థలాలను సొంతం చేసుకునే ఆలోచనతో ఆక్రమణలకు దిగారు. దీంతో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు పరుల పాలవుతున్నాయి. పేదల ఇళ్లకు దొరకని స్థలాలు అదే అక్రమార్కులకు ఎలా వస్తున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతుంటే అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. భారీగా ముడుపులు అందినకారణంగానేఅధికారులు సైలెంట్ అయిపోయారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులపై చర్యలుతీసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యే బాబూరావు, వ్యతిరేక వర్గం మధ్య బాహాబాహీ

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో నక్కపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బాబూరావు, వ్యతిరేక వర్గం మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వివరాల్లోకి నక్కపల్లిలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరిం చుకొని సభ ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూ రావు వర్గీయులు, స్థానిక కాపు కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ మధ్య తోపులాట జరిగింది. ముందుగా ఎమ్మెల్యే బాబూరావు బాబు జగ్జీవన్‌రామ్ పూలమాలలు వేసి ఎమ్మెల్యే వర్గీయులతో వేదిక మీద వెళ్లారు. అనంతరం కాపు కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ ఆద్వర్యంలో జెడ్పీటిసి, ఎంపిపి, గ్రామ సర్పంచ్, జగ్జీవన్‌రామ్‌కు పూలమాలలు వేసి, వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీసం రామకృష్ణ మైక్ తీసుకొని ప్రోటోకాల్ ప్రకారం అందరిని పిలస్తుండగా ఎమ్మెల్యే బాబూరావు వర్గీయులు యలమంచిలి తాతబాబు, కొర్ని రాజా రమేష్‌లు మధ్యలో గొడవ పెట్టారని, స్థానిక ఎంపిపి ఏనుగుపల్లి రత్నం ఆరోపించారు. ఎమ్మెల్యే వర్గీయులు కక్ష సాధింపుగా వచ్చారని, మేము ఎమ్మెల్యే బాబూరావు తప్ప వెనుక ఉన్న నాయకుల్ని పిలువలేదని ఎంపిపి పేర్కొన్నారు. ఈ ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడంతో అక్కడ నుంచి ఎమ్మెల్యే బాబూరావును సురక్షిత ప్రాంతానికి పోలీసులు పంపించారు. వీసం వర్గీయులు తమకు జరిగిన అవమానాన్ని దృష్టి పెట్టుకొని జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేసారు. అనంతరం ఘర్షణ పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని వీసం వర్గీయులు పోలీస్ స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేసారు. ఘర్షణ బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎంపిపి ఏనుగుపల్లి రత్నం ఆద్వర్యంలో దళితలు సంఘాలు ఫిర్యాదు చేసారు. దీనిపై స్థానిక సిఐ నారాయణరావు మాట్లాడుతూ బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గోసల కాసులమ్మ, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, వైఎస్ ఎంపిపి వీసం నానాజీ, వెలగా ఈశ&ఆరరావు, తదితరులు ఉన్నారు.

లే అవుట్ కబ్జాను నిరూపిస్తాం

-దాన్ని జగనన్న కాలనీకు దానం చేస్తారా ?
- డాక్యుమెంట్లు ఆధారంగా ప్రజల సమక్షంలో డిజిటల్ జాయింట్ సర్వే జరపాలి
- భాస్కర్ రెడ్డి ఒంగోలు లేఔట్ లోనూ కబ్జా, అక్రమాల ఆరోపణలే
- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం చోడపల్లి గ్రామంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు కుండా భాస్కర్ రెడ్డి వేసిన లేఔట్ లో అడుగడుగునా అక్రమాలు, కబ్జాలు ఉన్నాయని మరో మారు స్పష్టం చేస్తున్నా అని జనసేన 22 వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం విశాఖలో పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందులో సెంటు భూమి కబ్జా ఉన్నా లేఅవుట్ ను వదులుకుంటానంటూ కుండా భాస్కర్ రెడ్డి ఒంగోలులో విలేకరుల సమావేశంలో చేసిన సవాలను స్వీకరిస్తున్నా అని, భాస్కర్ రెడ్డి సవాల్ స్వీకరించి కబ్జా నిరూపించేందుకు మేము సిద్ధం అన్నారు. ఆయన కోరినట్టుగా ప్రజల సమక్షంలో సర్వే జరిపి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాల్సిందిగా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అండదండలతో అటవీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ చెరువు భూములను కబ్జా చేసి లేఔట్ లో కలిపేసుకున్న భాస్కర్ రెడ్డి లేఔట్ చుట్టూ నిబంధనలకు విరుద్ధంగా ప్రహరీ గోడ నిర్మించి అధికారులకు సువర్ణ అవకాశం కల్పించారని, ఆయన సవాలకు అధికారులు స్పందించి ఆయన నిర్మించిన గోడల మధ్య ఉన్న భూభాగాన్ని కొలిచి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. డాక్యుమెంట్ల ఆధారంగా కొనుగోలు చేసిన భూమెంత? ఆయన నిర్మించిన గోడల మధ్య ఉన్న భూమి విస్తీర్ణం ఎంత? తెలియజేయాలని, ఇందుకోసం ప్రజల సమక్షంలో రెవెన్యూ ,అటవీ , పంచాయతీరాజ్ శాఖ పట్టణ అభివృద్ధి శాఖ అధికారులు సంయుక్తంగా డిజిటల్ సర్వే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ సర్వేలో భాస్కర్ రెడ్డి ఎటువంటి కబ్జాకు పాల్పడలేదని రుజువైతే రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకోవడంతోపాటు చట్టపరంగా ఎటువంటి శిక్షకైనా సిద్ధమని ప్రతి సవాలు విసురుతున్నాం అన్నారు. కబ్జా నిరూపితమైతే ఆయన ఈ లే అవుట్ ను జగనన్న కాలనీ కోసం ప్రభుత్వానికి అప్పగించాలని సవాల్ విసిరారు. 2009లో అనుమతులు పొందిన ఈ లేఔట్ కి 2011లో తనకు వియ్యంకుడైన బాలినేని శ్రీనివాసరెడ్డికి ఎటువంటి సంబంధం లేదని భాస్కర్ రెడ్డి చెబుతున్నారని, వియ్యంకులు కాకముందే బాలినేని, భాస్కర్ రెడ్డి స్నేహితులన్నారు. ఇద్దరు ప్రకాశం జిల్లాకే చెందినవారని, 2009లో లేఅవుట్ అనుమతులు పొందే నాటికి లేని అక్రమాలు బాలినేని మంత్రి అయిన తర్వాతే జరిగాయన్నారు. భాస్కర్ రెడ్డి తెలివిగా ఫారెస్ట్ భూమి ఎలా రిజిస్ట్రేషన్ అవుతుందని ప్రశ్నించారని, రిజిస్ట్రేషన్ కాదు, కబ్జా అయిందన్నదే మా ఆరోపణ అన్నారు. బాలినేని ఆయన అటవీ శాఖ మంత్రిగా ఉండగానే నిబంధనల ప్రకారం ఏడు మీటర్ల బఫర్ జోన్ వదలకుండా మరో 8 మీటర్లు రిజర్వ్ ఫారెస్ట్ భూమి కలుపుకొని గోడ నిర్మించారని, బాలినేని మంత్రిగా ఉన్న కారణంగానే ఎవరు అడ్డు చెప్పలేదన్నారు. బాలినేని మంత్రిగా ఉండగానే లేఔట్ కు ఆనుకొని ఉన్న ధర్మకోనేరు చెరువు ను పూడ్చి వంద నుంచి 120 అడుగుల మేర రహదారి నిర్మించారని, అంతకుముందు కేవలం కాలిబాట మాత్రమే ఉన్న ఈ ప్రాంతంలో 100 అడుగుల రహదారి నిర్మించడం కేవలం లేఔట్ ప్రయోజనాల కోసమే అన్నారు. చెరువు పక్కన ఉన్న ఆలయానికి మరో మార్గంలో వెళ్లేందుకు తప్ప ఈ రహదారి ఎందుకు ఉపయోగపడదని, రహదారి చివరలో చిన్నపాటి కాలువ ఉన్నందున సంవత్సరంలో 9 నెలల పాటు నడక దారి సౌకర్యం కూడా వుండదన్నారు. అటువంటి చోట 100 అడుగులు నిర్మించడం కేవలం లేఔట్ విలువ పెంచుకోవడానికే అని, ఇందుకు ఆర్ బ్ల్యూఎస్ నుంచి కూడా అనుమతులు తీసుకోలేదని, అడవిలో నుంచి వచ్చే జంతువుల రక్షణ కోసం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించామనిచెప్తున్న భాస్కర్‌రెడ్డి అసాంఘిక కార్యకలాపాలు అడ్డగా మారిన ఈ చెరువు గట్టు వద్ద మాత్రం గోడకట్టకుండా వదిలేయడం గమనార్హం అన్నారు. లేఔట్ పక్కన సర్వే నెంబర్ 175లోని ప్రభుత్వ భూమిని 2009 లోనే ఆక్రమించే ప్రయత్నం చేయగా, అప్పటి అధికారులు అడ్డుకోవడంతో భాస్కర్ రెడ్డి వెనక్కి తగ్గారని వార్తలు కూడా వచ్చాయన్నారు. ఆ తర్వాత అదే భూమిని మంత్రి బాలినేని అండతో కబ్జా చేశారని, లేఔట్ అనుకొని నెంబర్ 175 లో 4.86 ఎకరాలను భాస్కర్ రెడ్డి కబ్జా చేసినట్టు స్థానికులు చెబుతున్నారని, తాజాగా పత్రికల్లో ఆ కబ్జా వార్తలు వచ్చాయన్నారు. ఈ కబ్జాని భాస్కర్ రెడ్డి ఎలా కాదంటారని, సర్వేనెంబర్ 174 లో ఉన్న ధర్మకోనేరు చెరువును భాస్కర్ రెడ్డి కబ్జా చేసి రహదారి నిర్మించారన్నారు. చెరువును కొంతమేర పూడ్చివేశారని, అలాగే సర్వేనెంబర్ 220, 222, 224 లలో రిజర్వ్ ఫారెస్ట్ భూమి కబ్జాకు గురైందన్నారు. బాలినేని అటవీ శాఖ మంత్రిగా ఉండటంతో అటవీ శాఖ అధికారులు ఎవరూ కన్నెత్తి చూడటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు బాలినేని, భాస్కర్ రెడ్డిల చెర నుంచి బయటపడి నిజాయితీగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. నిబంధనల మేరకు అనుమతి లేకుండా నిర్మించిన ప్రహరీ గోడలను తొలగించి లే అవుట్ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరో విషయం ఏమంటే ఈ లేఔట్ ను ప్లాట్ల విక్రయించే వ్యాపారం కోసం గాక మనీ లాండరింగ్, అక్రమ ఆర్థిక లావాదేవీల కోసం వేసినట్లు అనుమానాలు కలుగుతున్నాయని, అందుకే ఇంతవరకు బల్క్‌గా మినహా విడివిడిగా ప్లాట్లు విక్రయించిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. ప్లాట్లు విభజన జరగలేదని, ఇందుకోసం మార్కెటింగ్ లేదని, అనుమానాలన్నింటిని నివృత్తి చేసుకునేందుకు ఈ లేఔట్ ఆధారంగా జరిగిన ఆర్థిక అంశాలపై, దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ వివరాలు కూడా సేకరించి త్వరలో మీ ముందు ఉంచుతామన్నారు.

రైల్వే ట్రాక్ దాటేటప్పుడు అప్రమత్తం...

అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న రైల్వే శాఖ

విశాలాంధ్ర-అరకులోయ: రైల్వే ట్రాక్ దాటేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరుతూ అరకులోయ రైల్వే శాఖ సీఐ మహేష్ ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ కు సమీపంలో ఉన్న గ్రామాల వద్ద అవగాహన సదస్సులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా అరకు రైల్వే శాఖ పరిధిలోకి వచ్చే అడవలస, అరకు, గోరాపూర్ తదితర ప్రాంతాల్లోని రైల్వే ట్రాక్ కు సమీపంలో ఉన్న ప్రజల వద్దకు వెళ్లి ప్రమాదాల గురించి వివరించి అప్రమత్తంగా వ్యవహరించాలని సదస్సులు నిర్వహించారు. అలాగే తుంటర్లు రైల్వే శాఖకు నష్టం చేకూర్చే పనులు చేయకూడదని, అలా చేస్తే రైల్వే శాఖ తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని సదస్సుల్లో హెచ్చరించారు. అవగాహన సదస్సుల్లో ఏఎస్ఐలు ఆర్ మోహన్, కె రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం

సీఎంను ఒప్పించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-జి.మాడుగుల: పాడేరు నియోజకవర్గ పరిధిలో పదవిలో ఉండగా మృతి చెందిన ఎంపీటీసీ కుటుంబ సభ్యుడుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం రూ.10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత హఠాత్తుగా మరణించిన ఎంపిటిసి గురించి బుధవారం ప్రత్యేకంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించారు. దీంతో ఆయన స్పందించి ఆర్థిక సాయం ప్రకటించారు. వివరాల్లోకి వెళితే... జి.మాడుగుల మండలం బీరం సెగ్మెంట్ ఎంపీటీసీ పెద్ద బాలన్న, ఎంపిటిసిగా ఎన్నికైన తర్వాత హఠాత్తుగా అకాల మరణం చెందాడు. దీంతో వారి కుటుంబం దిక్కుతోచని స్థితికి చేరింది. యజమాని కోల్పోవడంతో వాళ్లంతా కన్నీరు మున్నీరయ్యారు. ఈ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే అమరావతిలో ముఖ్యమంత్రి దృష్టికి తేవడంతో వెంటనే స్పందించిన సీఎం ఈ ఆర్థిక సాయం ప్రకటించారు. దీనిపై బుధవారం జి.మాడుగుల వైసీపీ మండల నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం తొలి నుంచి జెండా మోసిన వ్యక్తులకు జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తారని అనేదానికి ఈరోజు ఈ కుటుంబాన్ని ఆదుకోవడంతో నిరూపితమైందని చెప్పారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలా పార్టీ ఆదుకుంటుందని ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరగనివ్వబోమని ఆయన చెప్పిన మాట తనకి ఎంతో సంతోషాన్నిచ్చిందని చెప్పారు. ఆ కుటుంబాన్ని ఆదుకున్నందుకు జి.మాడుగుల మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కె సత్యనారాయణ మండల ప్రెసిడెంట్ ఎన్ మత్యకొండంనాయుడు జి.మాడుగుల సర్పంచ్ కె రాంబాబు లువ్వాసింగి ఎంపీటీసీ జి సన్యాసి దొర కొరపల్లి ఎంపీటీసీ ఎ నానాజీ సీనియర్ నాయకులు కె కొండ బాబు బి చంటిబాబు విరమణ కె పోతురాజు గ్రామస్తులు పాల్గొ న్నారు.

యూ.ఎఫ్.ఆర్.టి ఐ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-ఎస్.రాయవరం : మండలంలో అడ్డురోడ్డు సమీపంలో నున్న దాల్ఫిన్ దాబా వద్ద బుధవారం సాయంత్రం యూ.ఎఫ్.ఆర్.టి ఐ కార్యకర్తల సమావేశం జరిగింది.సమావేశం అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న అనకాపల్లి జిల్లా కన్వీనర్ బి.వి.వి.సత్యనారాయణ ,దండు గణపతి రాజుల ఆధ్వర్యంలో యూ.ఎఫ్.ఆర్.టి.ఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం అన్నారు. ఈ ఆయుధాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలో నూ ఆర్.టి.ఐ కార్యకర్తలు ఉండాలనేది యూ.ఎఫ్.ఆర్.టి.ఐ ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ముఖ్య సలహాదారు దండు గణపతి రాజు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 లో వచ్చిందన్నారు. నేటికి 18 సంవత్సరాలు అయినప్పటికీ ప్రజలకు సమాచార హక్కు చట్టం పై అవగాహన లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ప్రతీ ఒక్కరికి ఆర్.టి.ఐ పై అవగాహన ఉండాలన్నారు. ఎస్.రాయవరం మండలం యూ.ఎఫ్.ఆర్.టి ఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎస్.రాయవరం మండల కన్వీనర్ గా బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన మైలపల్లి సత్తిరాజు ను ,పెట్టుగొళ్ల పల్లి గ్రామానికి చెందిన వాకపల్లి గోవిందమ్మ ,చిన ఉప్పలం గ్రామానికి చెందిన గొలుసు శివ లను కో కన్వీనర్ గా మరో 7 గురు సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. యూ.ఎఫ్.ఆర్.టి.ఐ తరపున ఎస్.రాయవరం మండలం ,నక్కపల్లి మండలం ఆర్.టి.ఐ కార్యకర్తల కు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ కోడ బంగార్రాజు ,నక్కపల్లి మండల కన్వీనర్ పొలినాటి వీరబాబు ,కోన బాబూరావు ,రాము బోడ కిరణ్ ,నరేష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

'ఇన్వెస్ట్ రైట్ 'ను ప్రారంభించిన అప్‌స్టాక్స్

విశాలాంధ్ర-విశాఖ సిటీ: భారతదేశంలో సుప్రసిద్ధ డిజిటల్ పెట్టుబడుల వేదికలలో ఒకటైన అప్‌స్టాక్స్, తమ నూతన ప్రచారం, 'ఇన్వెస్ట్ రైట్‌ను ప్రారంభించింది. మదుపరులు ఎక్కడ పెట్టుబడులు పెట్టాలి, ఎప్పుడు పెట్టాలి, మరీ ముఖ్యంగా ఎందుకు పెట్టుబడులు పెట్టాలనేది తెలుసుకోవడంలో సహాయ పడుతుంది. ఈ ప్రచారం, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నూతన సీజన్ ప్రారంభంతో పాటుగానే ప్రారంభమైంది. టాటా ఐపీఎల్ కు అధికారిక భాగస్వామి అప్‌స్టాక్స్. ఈ ప్రచారంతో, అప్‌స్టాక్స్ భారతదేశం పెట్టుబడులు పెడుతున్న తీరును మార్చాలని కోరుకుంటుంది. ఈ పెట్టుబడులను సరళీకృతం చేయడంతో పాటుగా సహజసిద్ధంగా మరియు అనుసంధానితంగా మారుస్తుంది. సరిగ్గా చెప్పాలంటే గత దశాబ్ద కాలంలో ఏ విధంగా భారత క్రికెట్‌కు నూతన దిశను ఐపీఎల్ ఏ విధంగా అందించిందో ఆ విధంగా ! తమ గత ఐపీఎల్ ప్రచారం 'స్టార్ట్ కరకే దేఖో' ద్వారా భారతీయులను పెట్టుబడుల పరంగా తొలి అడుగు వేయమంది. ఈ సంవత్సర ప్రచారం 'ఇన్వెస్టింగ్ రైట్' (సరిగా పెట్టుబడులు పెట్టండి) దిశగా మార్చామని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చింతూరు: చింతూరు సాంఘిక సంక్షేమ గృహం నందు బాబు జగ్జీవన్ రాం 116వ జయంతి వేడుకలను అనుసూచిత్ జాతి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో ముందుగా నాయకులు బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం అనుసూచిత్ జాతి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ చదలవాడ కృప కుమార్, నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర ఉద్యమ నేత, అనేక సంస్కరణలవాది బాబూ జగ్జీవన్ రామ్ అని, పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందిం చేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారి యం తాతాజీ రావు, పూసా శ్రీను,చీదర గడ్డ శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవీపట్నం: భారత తొలి ఉప ప్రధాని సంఘ సంస్కర్త దళితుల ఆశా జ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన రామ్ 116వ జయంతి వేడుకలు అల్లూరి సీతారామరాజు జిల్లారంపచోడవరం డివిజన్ లో అన్ని మండలాల్లో దళిత నేతలు రాజకీయ పార్టీలు సంయుక్తంగా పలు కార్యమాలు చేపట్టారు .రంపచోడవరం లో అంబేద్కర్ సెంటర్డ లో ఉన్న జగజ్జీవన రామ్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య జగజ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు అర్పించారు. పట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ టిడిపి జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. దళితవాడలో ఉన్న బాబూ జగజ్జీవన రామ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కృష్ణునిపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీ లో ఏమ్మార్పిఎస్ నాయకులు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందుకూరుపేట లో జరిగిన కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ గోళ్ళ చంటిబాబు మండల టిడిపి అధ్యక్షుడు మరిశెట్ల వెంకటేశ్వరరావు మాగాపు బాబురావు తైలం గంగాధర్ దేవారం ఎంపిటిసి సభ్యుడు తుర్రం జగదీశ్ దొర జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు ఇదిలా ఉండగా జగజ్జీవన రామ్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించటంతో పాఠశాల్లలోనూ ప్రభుత్వ కార్యాలయాల్లోను ఎక్కడా జయంతి వేడుకలు నిర్వహించకపోవటం బయట కార్యక్రమాల్లో పాలక పార్టీ నాయకులు ఎవ్వరు పాల్గొనక పోవటం దళిత నేతలపై వివక్షకు నిదర్శంగా మారిందని టిడిపి ఎస్సీ సెల్ సెక్రటరీ చంటిబాబు విమర్శించారు.

రాజవొమ్మంగి: దళితుల ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ జగ్జీవన్ రామ్ 115 జయంతిని మాదిగ పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక యువకులు స్థానిక ఎమ్మార్పీఎస్ కమిటీహాలు నందు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మోర్త బుజ్జిబాబు మాట్లాడుతు చిన్న వయసులోనే సంఘసంస్కర్తగా అనేక సేవలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ పోరాట సమితి సభ్యులు బోదపాటి కామరాజు,పిల్లి కిరణ్, పెద్దాడ నూకరాజు, అయినవిల్లి యోహాను, కండిల్లి చిన అప్పారావు, గుండెపల్లి జీవరత్నం, అయినవిల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.



నాతవరం: జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర నాతవరంలోని జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ భారతదేశ దళితులకు సామాజిక న్యాయం కోసం పోరాడి, వారి అభ్యున్నతికై కృషి చేసిన మహాత్ముడు అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్నో సంస్కరణలు రూపొందించారన్నారు. కార్యక్రమంలో నాతవరం మండలాధ్యక్షులు బైన మురళీ, మాకిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

పశువ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్త అవసరం

విశాలాంధ్ర-హుకుంపేట: పశువ్యాధులు సోకకుండా గిరిజనులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని పశువైద్యాధికారి డా.చరణ్ అన్నారు. మండలంలోని తడిగి పంచాయితీ కేంద్రాంలో పశువులకు గాలికుంట వ్యాధి టీకాలు వేసే కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం గ్రామ సచివలయ కేంద్రాంలో పశు విజ్ఞాన బడి సమా వేశం నిర్వహించారు. ఈ నేపధ్యం లో పాడిరైతులకు పశువ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు పశువులకు సీజన్లో అంటు వ్యాధులు సోకే అవకాశం ఉందని, కావున ముందస్తుగా మూగజీవుల యజమానులు ఎటువంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పడాలని అన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్నట్లు అయితే తక్షణమే సచివాలయ ఏహెచ్ ఏలకు తెలియజేసినట్లయితే వాటికి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రంజిత్ కుమార్ యానిమల్ హస్బెండ్ అసిస్టెన్స్ రాజు, అనిల్ కుమార్, సింహాచలం, ప్రేమ మళ్ళీ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

పౌర్ణమికి దేవాలయాల్లో సామూహిక హారతి

విశాలాంధ్ర-రాంబిల్లి : ప్రతి నెల పౌర్ణమి రోజు సామూహిక హారతి నిర్వహించాలని సమరసత సేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. కొత్తపేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో "సమరసతా సేవా ఫౌండేషన్" రాంబిల్లి మండల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన దేవాలయాలు శక్తివంతంగా తయారు కావాలని ప్రతినెల దేవాలయ కేంద్రంగా సామూహిక హారతి ఎక్కువ సంఖ్యతో నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ సూరాడ నూకరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో దార్మిక కమిటీలు బలపడాలని ఆ కమిటీల ద్వారానే వారం వారం భజనలు ప్రతినెల పౌర్ణమికి సామూహిక హారతి నిర్వహిస్తూ ఉండాలని అందుకోసం ప్రతి గ్రామంలో ధార్మిక కమిటీలతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అలాగే ఈనెల 9వ తేదీన అనకాపల్లిలో జరిగే శ్రీ హనుమాన్ సొభాయాత్రకు మన మండలం నుండి ఎక్కువమంది పాల్గొనేలా అందరికీ విషయం తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు, మండలం కన్వీనర్ సూరాడ నూకరాజు, మహిళా కన్వీనర్ పూడి లక్ష్మి,

ఏకలవ్యలో ప్రవేశాలకు ఆహ్వానం



విశాలాంధ్ర-పాడేరు: 2023-24 విద్యాసంవత్సరానికి ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ఐటిడిఏ పి. ఓ ఆర్.గోపాలకృష్ణ బుదవారం పత్రికా ప్రకటన లో వెల్లడించారు. ఆరో తరగతితో పాటు 7,8,9 తరగతుల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. అర్హతల విషయానికొస్తే... పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే బాలబాలికలు జిల్లా లోని ఏదైనా ప్రభుత్వ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2022-23 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదివిఉండాలి. విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ 4 ప్రకారం ఇంటి వద్దనే అయిదో తరగతి చదివిన వారు కూడా అర్హులే. దీనిపై విద్యార్థి తల్లిదండ్రులు/ సంరక్షకులు డిక్లరేషన్ ఇవ్వాలి. తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులు సైతం రాత పరీక్షకు అర్హులే. ఆరో తరగతిలో ప్రవేశాలకు 10 నుంచి 13 ఏళ్ల లోపు వయసు ఉండాలి. ఏడో తరగతికి 11 నుంచి 14, ఎనిమిదికి 12 నుంచి 15, తొమ్మిదికి 13 నుంచి 16 సంవత్సరాలలోపు వయసు ఉండాలి. విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకుల వార్షిక ఆదాయం రూ.లక్షకు మించకూడదు. గూడెం కొత్తవీధి, కొయ్యూరు, దుంబ్రిగుడ, ముంచంగిపుట్టు, చింతపల్లి, పెదబయలు, అనంతగిరి, హుకుంపేట, జి.మాడుగుల, అరకు, పాడేరులో ఈ విద్యాలయాలున్నాయి.

ఇచ్చిన హామీని నెరవేర్చిన వ్యక్తి సీఎం జగన్

విశాలాంధ్ర - కొయ్యూరు : ఇచ్చిన మాటను అక్షరాల నిలబెట్టుకొని చరిత్రను తిరగరాసే జగన్‌మోహన్ రెడ్డి లాంటి నాయకులు అరుదుగా ఉంటారని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. కొయ్యూరు మండల కేంద్రంలో వైయస్సార్ ఆసరా మూడో విడత సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి అక్కా చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలు అన్నిటినీ మాఫీ చేస్తున్నారన్నారు. కొయ్యూరు మండలంలో 679 గ్రూపులకు గాను ఇప్పటివరకు మూడు కోట్ల 20 లక్షల రుణమాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానిదే నన్నారు. ఈ తరహా చరిత్ర సృష్టించే నాయకులు అరుదుగా ఉంటారని తెలిపారు. ఎన్నికల సమయంలో జగనన్న ఇచ్చిన మాటను మనమందరం నమ్మి ఆయనకు ఓటు వేయడం ద్వారా మనకు న్యాయం జరిగిందని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా అది తన వల్లే జరిగిందని చంద్రబాబు చెప్పుకుంటూ ఉంటారని పేర్కొన్నారు. ఈరోజు అందరూ ఉపయోగిస్తున్న కంప్యూటర్ ని ఆయనే కనుగొన్నాడని చెబుతారని, భారతదేశం మొత్తంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగమంతా తన వల్లే అభివృద్ధి చెందిందని చెప్పుకుంటూ ఉంటారని అన్నారు. జగన్ నమ్మకం అయితే చంద్రబాబు అబద్ధమని చంద్రబాబు నాటకం అయితే జగన్ నిజమని ఈ ఇద్దరు నాయకులు మధ్య అంత వ్యత్యాసం ఉంటుందని దానిని ప్రజలు గమనించాల్సి ఉందని ఆమె పేర్కొన్నారు. బడుగు బలహీనుల వెంట నడిచిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డని ఆ విషయాన్ని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా మన ముఖ్యమంత్రి చాలా చక్కగా చెప్పారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జడ్పిటిసి వారా నూకరాజు, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, మండల అధ్యక్షులు జల్లి బాబులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జైతి రాజులమ్మ, మండల కన్వీనర్ బండి సుధాకర్, రాష్ట్ర బీసీ సెల్ డైరెక్టర్ గాడి నాగమణి, కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గజ్జయ దొర, సీనియర్ నాయకులు సత్యనారాయణ, వైస్ ఎం పిపి అంబటి నూకాలు, సీనియర్ నాయకులు సుమర్ల సూరిబాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముసలి నాయుడు, పి పోతురాజు, చెడ్డ సావిత్రి, ఎంపిటిసి బి.అప్పారావు, జిల్లా ప్రచార కార్యదర్శి ధోని బాబ్జి , సర్పంచులు చందు, సోమన్న దొర, నూకాలమ్మ, రాజేశ్వరి, పి.శేఖర్, పి శ్రీను, కే రాజు నాయకులు గంగాధర్, బాబ్జి, అచ్చిరాజు, ఎంపీటీసీ మల్లేశ్వరి, భవాని తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గెలుపు ఉత్సాహంతో పని చేయండి : పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఉత్తరాంధ్ర జిల్లాల టిడిపి ప్రాంతీయ సమీక్ష సమావేశంలో పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద వి కన్వెన్షన్ సెంటర్లో బుధవారం జరిగింది. ఈ సభలో టిడిపి అధినేత చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. రానున్న రోజుల్లో టిడిపి దే భవిష్యత్తు అని, గ్రామ గ్రామాన టిడిపి శ్రేణులు శ్రమించాలని పిలుపునిచ్చారు. పట్టపద్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల కార్యకర్తలు నాయకులు చేసిన కృషి ని అభినందించారు. 34 నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలివచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలిచిన ఉత్సాహంతోనే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పనిచేయాలని కార్యకర్తలకు హితబోధ చేశారు. నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ప్రజలపై భారాలు, పన్నులు మోపిందన్నారు. జగన్మోహన్ రెడ్డికి విశాఖ పట్నం ప్రేమ లేదని, విశాఖలో ఉన్న విలువైన భూములను కాజేయడానికే రాజధాని పేరుతో 40 వేల కోట్ల భూములను కాజే సారన్నారు. విశాఖ నగర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమవుతుందన్నారు. ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులన్నీ పూర్తిచేసే బాధ్యత టిడిపి తీసుకుంటుంది అన్నారు. విభజన హామీల్లో ఉత్తరాంధ్రకు రావలసిన హామీలపై జగన్ సర్కార్ నోరు మెదపడం లేదని మండిపడ్డారు. రైల్వే జోన్ ఊసే లేదన్నారు. కార్యకర్తలు, నేతల మధ్య వర్గ పోరు కుమ్ములాటలు లేకుండా పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండలంలో మహిళా సంఘాలకు యంయల్ఎ నాగుల పల్లి ధన లక్ష్మి బుధవారం స్థానిక ఏపి అర్ కళాశాల గ్రౌండ్ లో ఆసరా చెక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని 4761 గ్రూపుల్లో ఉన్న 44098 మంది పేద మహిళలకు గాను 3 వ విడతగా 19 కోట్ల83 లక్షలు రూపాయలు వైఎస్సార్ ఆసరా గా అందించడం జరుగుతుందనీ తద్వారా మొత్తం మూడు విడతలుగా కలిపి రంపచోడవరం నియోజక వర్గంలో 59 కోట్ల 16 లక్షలు రూపాయలు అందించడం జరిగిందనీ తెలిపారు. చింతూరు మండలంనకు సంబంధించి 460 మహిళా సంఘాల లో ఉన్న 4312 మంది పేద మహిళలకు 1 కోటి 71 లక్షలు రూపాయలు మూడవ విడతగా అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్ష పాత ప్రభుత్వం అన్న విధంగా మహిళా సాధికారతే ధ్యేయంగా స్వయం సహాయక సంఘాల లో ఉన్న పేద మహిళలకు ఆర్థిక పురోగతి కై ఈ వైఎస్ఆర్ఆసరా అందించడం జరిగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో చింతూరు మండల ఎంపిపి, జెడ్పీటీసీ, మండల కన్వీనర్, వైస్ ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు,వైస్ సర్పంచులు, వార్డ్ నెంబర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారదలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు, కోఆప్షన్ మెంబర్, సొసైటీ ప్రెసిడెంట్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పొదుపు సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తారువలో 'జగనన్నే మా భవిష్యత్తు'

విశాలాంధ్ర - దేవరాపల్లి : మండలంలో తారువ గ్రామంలో'జగనన్నే మా భవిష్యత్తు' అనే కార్యక్రమం14 రోజులపాటు ఈ నెల 7 నుంచి 20 వరకు వైఎస్ఆర్‌సీపీ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, గత ప్రభుత్వాలకు, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా ప్రజలకు కన్వీనర్లు గృహసారధుల ద్వారా' మా నమ్మకం నువ్వే జగన్'అన్నది ప్రజల నినాదం అనే ద్వారా చెబుతామని తారువలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పిటిసి కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు,బి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కోటవురట్ల : మండలంలో పలు గ్రామాల్లో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. రాట్నాలపాలెం లో ఉన్న బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీను, ఎంపీటీసీ పీవీ సూర్యరావు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కైలాసపట్నం శివారు రాజగోపాలపురం గ్రామంలో బాబు జగ్జీవన్ రావు విగ్రహాన్ని ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. బికేపల్లిలో ఆ గ్రామ సర్పంచ్ లింగం నాయుడు, వైస్ ప్రెసిడెంట్ పెదపూడి లోవరాజు కూడా బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కైలాసపట్నం లో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, జెడ్పిటిసి ఉమాదేవి కోటఉరట్లలో తెదేపా నాయకులు సుంకర బాబ్జి, తిరుమలరావు, యేసు,కోటి, లోవరాజు, రామకృష్ణ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



రావికమతం: మండలంలో గల కొత్తకోట గ్రామంలో అరుంధతి సేవ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రావు 116వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తకోట ఎస్సై విభూషణరావు, జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలో అలంకరించి అనంతరం యువకులంతాఆయన ఆశయాలు కొనసాగించాలని ఆయన ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. జట్ కొత్తపట్నంలో జరిగిన డాక్టర్ బాబు జగజీవన్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు గుమ్మడి సత్యదేవ్ శీలం శంకర్రావు ఎమ్మార్పీఎస్ చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ యలక మల్లిబాబు, ఎమ్మార్పీఎస్ చోడవరం నియోజకవర్గం ఉపాధ్యక్షులు మంజేటి రాజబాబు, ఎమ్మార్పీఎస్ రావుకతమ మండల అధ్యక్షులు చెవిటి రమేష్, మంచేటి రమణ ,కుమార్, రాజబాబు, యామగిరి రాజారావు, ఐ.అంతోని, చెవిటి కిషోర్, పాల్గొన్నారు.

ద్వారకానగర్ నివాసితుల సమస్యలు పరిష్కరానికి ఎమ్మెల్యే హామీ

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం శివారు ద్వారకా నగరం లో నివాసితుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ హామీ ఇచ్చారు. ద్వారకానగర్ వాసులతో బుధవారం సమావేశమైన ఎమ్మెల్యే ధర్మ శ్రీ మాట్లాడుతూ రహదారులు, డ్రైనేజీ, త్రాగు నీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంకా ఇక్కడ నివసించే ప్రజలు తమ సమస్యలను తెలియపరచాలని కోరారు. రాజకీయాలు, కుల్ మతాలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కారమే తమ వై.సి.పి. ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇది ఎన్నికల ప్రచారం కాదని, ప్రజా సమస్యల పై ప్రజా ప్రతినిధులు నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ అని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎం.పి.పి. గాడి కాసమ్మ, వైస్ ఎం.పి.పి. బయిన కుమారి ఈశ్వరరావు, గాంధీ గ్రామం సర్పంచ్ గాడి అప్పారావు పాల్గొన్నారు.

ఆసరా కార్యక్రమానికి నిరాశ

సౌకర్యాలు లేక నిరుత్సవంతో వెన్నుతిరిగిన మహిళలు

విశాలాంధ్ర - పెదబయలు : మండల కేంద్రానికి చెందిన 23 గ్రామ పంచాయితీల డ్వాక్రా మహిళలు అధికారులు ఆదేశాలు మేరకు తప్పని సరిగా ప్రతి సభ్యులు పాల్గొవాలని అధికారులు ఆదేశించటంతో హాజరు కాకపోతే సంఘంలో ఆసర సొమ్ము ఇవ్వమని చెప్పడంతో చంకనా బిడ్డ నెత్తుకుని మండుటెండల్లో మహిళలు బుధవారం మండలానికి తరలివచ్చి కొంతమందికి టెంటు సదుపాయం లేక పసి పిల్లలను పాలు ఇవ్వడానికి నీడ లేక సంత షెడ్డులో కూర్చుని ఇబ్బందులను గురి అయ్యారు అధికారులు టెంటు సదుపాయం కల్పించటంలో విఫలమయ్యారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు,మంచినీటి సౌకర్యం లేక,మండల కేంద్రంలో దుకాణ సముదాయంలో దాహం తీర్చుకున్నామని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తపరచారు దీంతో వెను తిరిగి గ్రామాలకు చేరుకున్నారు.

ముత్యాలమ్మ ఉత్సవ విరాళాలలో 'మేము సైతం'

వారపు సంతలో విరాళాలు సేకరిస్తున్న పాత్రికేయులు

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంత ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీకి తోడుగా మేము సైతం అంటూ చింతపల్లి పాత్రికేయులు నడుం బిగించారు. ప్రత్యేకంగాను, ఉత్సవ కమిటీతో కలిసి బుధవారం చింతపల్లి వారపు సంతలో కలియ తిరిగి విరివిగా విరాళాలు వసూలు చేశారు. విరాళాలకు తిరిగిన వారిలో ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు హేమంత్ కుమార్, పోతురాజు బాలయ్య, కోశాధికారి పసుపులేటి వినాయకరావు లతో పాటు చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సతీష్,(ఆంధ్రప్రభ) కోశాధికారులు గబ్బాడి నాగేశ్వరరావు (పెన్‌పవర్), వెయ్యల శ్రీనివాసరావు (వాస్తవ నయనమ్), పనసల చిట్టిబాబు (సిక్స్ టీవీ), పాంగి సురేష్ (ఐన్యూస్ పత్రిక), గుర్రం సోమరాజు(ప్రజా జ్యోతి), పల్లెల శివ (ఆంధ్ర విజేత), వంతల బాలరాజు (ప్రజా పవర్), రీమల సాగర్ (జనం న్యూస్), ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శత శాతం ఆధార్ కార్డుల నమోదే లక్ష్యం

ఎంపీడీఓ లాలం సీతయ్య



విశాలాంధ్ర - చింతపల్లి : గ్రామాలలో ఆధార్ కార్డు లేని వారి పూర్తి వివరాలను సేకరించాలని ఎంపి డిఓ లాలం సీతయ్య పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో వివిధ కారణాలతో కొందరు నేటికీ ఆధార్ కార్డులను పొందలేక పోయారన్నారు. శత శాతం ఆధార్ కార్డుల నమోదే లక్ష్యంగా పంచాయితీ కార్యదర్శులు పనిచేయాలన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో కొందరు అవగాహన లోపంతో ఆధార్ కార్డులు నమోదు చేసుకోకుంటే, మరికొందరు పుట్టిన తేదీ ధృవ పత్రం లేక ఆధార్ కార్డులు పొందలేక పోయారని అన్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల ప్రకారం గ్రామాలలో శత శాతం ఆధార్ కార్డుల నమోదే లక్ష్యంగా పంచాయితీ కార్యదర్శులు పనిచేయాలన్నారు. గ్రామాలలో ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి ప్రత్యేక ఫార్మేట్ లో నింపాలన్నారు. ఆధార్ కార్డు లేని 0 నుండి 5 సంవత్సరాలు, 5 నుండి 18 సంవత్సరాలు, 18 సంవత్సరాల పైబడిన వారిని గురించి పూర్తి సమాచారంతో ఈ నెల 10న సోమవారం చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసే సమావేశం కు హాజరు కావాలని అన్నారు. సోమవారం జరిగే సమావేశం కు ఎవరు గైర్హాజరైనా జిల్లా కలెక్టర్ వారికి తెలియజేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

7 నుండి 'జగనన్న నువ్వే మా నమ్మకం' కార్యక్రమం

ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి : ప్రజలకు మరింత చేరువ కావడం కోసం ఈనెల ఏడు నుంచి జగన్ అన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం..అనే నినాదంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం పెందుర్తి తాండవ పాపారాయుడు కళ్యాణ మండపంలో దీనికి సంభందించిన గోడపత్రికను ఆయన విడుదల చేసారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న వ్యక్తి సీఎంజగన్మోహన్ రెడ్డి అని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్నిపథకాలను నూటికి నూరు శాతం నెరవేర్చిన వ్యక్తి సీఎం జగన్ అలాగే సచివాలయం వ్యవస్థ ద్వారాప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోకి ఎటువంటి అవినీతి లేకుండా అమలుచేసిన ఏకైక ముఖ్య మంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు అలాగే గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రజలను మోసం చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు నాయకులుతదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ 95 వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, పార్టీ నాయుకులు మెంటి మహేశ్, ఆదిరెడ్డి మురళి, కోడిగుడ్ల దేవిసాంబ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు దోమతెరల పంపిణీ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : ముంచింగిపుట్టు మండలం ఏనుగు రాయి పంచాయతీ పరిధిలో గల సెల్లుము, కొండపడ, మజ్జిగూడ, ఓనుగుపుట్ గ్రామ ప్రజలకు /198 బెటాలియన్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్సు ఆధ్వర్యంలో ఉచితంగా గిరిజన రైతులకు 200 మందికి దోమతేరాలను పంపిణీ చేశారు బుధవారం సెల్లుము గ్రామంలో /198 బెటాలియన్ సెంట్రల్ ఫోర్సు కమాండెంట్ రాజేష్ పాండే ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం సివిక్స్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా పేద గిరిజన ప్రజలకు ప్రతి ఏడది ఉచిత పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది దోమ తెరలను కమెండెంట్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎన్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక స్టేషన్ ఎస్సై కే రవీంద్ర ద్వారా 200 మంది గిరిజన ప్రజలకు దోమతెరలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీంద్ర, ఎస్ఎన్‌యాదవ్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గిరిజన ప్రజలకు వివరించారు.

గిరిజన రిజర్వేషన్లకు వైకాపా, తెదేపాలు వ్యతిరేకం

విశాలాంధ్ర - చింతపల్లి : గిరిజన చట్టాలు రిజర్వేషన్లకు వైకాపా తెదేపా పార్టీలు, వ్యతిరేకులని భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు అన్నారు, ఆ పార్టీ పాడేరు శాసనసభ నియోజకవర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు అధ్యక్షతన చింతపల్లి లో జరిగిన నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా స్థానిక హనుమాన్ కూడలి నుండి నిరసన ర్యాలీ చేపట్టారు, బోయ, బెంతు ఒరియాలను గిరిజన జాభితా లో చేర్చాలని శాసనసభ సాక్షిగా తీర్మానం చెయ్యడం, టీడీపీ నేత నారా లోకేష్ యువ గళం పాదయాత్ర లో బోయ లను ఎస్టీ జాబితా చేర్చడానికి టీడీపీ పార్టీ పూర్తి స్థాయిలో మద్దత్తు ఇస్తున్నట్లు ప్రకటించాడాన్ని వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీడీపీ నేత నారా లోకేష్‌లకు వ్యతిరేకంగా ర్యాలీ చేసి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ వైకాపా, తెదేపాలు దొందు దొందేనని, రెండు పార్టీలు గిరిజన ప్రజల గొంతు కొయ్యడానికే సిద్ధ పడటం అన్యాయం అన్నారు, ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జ్ కురుసా రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య,కదుళ్ళ శ్రీనువాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు జైతి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి పార్వతమ్మ,, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు తంగుల సత్యవతి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దుక్కిరి ప్రభాకర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాకురి శేఖర్, నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు సాగిన బాలకృష్ణ, పాంగి రవి చంద్ర, సలుగు సతీష్, జోగి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారావు, సోమేశ్, జిల్లా, మండల, శక్తి కేంద్ర ఇంచార్జ్ ల నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

రంపచోడవరం ఎమ్మెల్యేకు చింతూరు ప్రజా ప్రతినిధుల వినతి

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మికు చింతూరు మండల సర్పంచులు ప్రజా ప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ అభివృద్ధి పనులపై గ్రామాల్లో ప్రజాప్రతినిధులైన తాము పర్యటిస్తున్న వేళ గిరిజనులు తమను ఎస్టీ జాబితాలో బోయ వాల్మీకి బొంతు ఒరియలను చేర్చటంపై నిలదీస్తున్నారని వెంటనే చింతూరు ఏజెన్సీ సర్పంచులు ఎంపీటీసీలు అభ్యర్థన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్టీ జాబితా నుండి బోయ వాల్మీకి బొంతు ఒరియాలను వెంటనే తొలగించాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని ఈ వినతి పత్రం ద్వారా ముఖ్యమంత్రి తెలియజేయవలసినదిగా ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను కోరడమైనది. ఈ కార్యక్రమంలో చింతూరు ఎంపీపీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి 'మా నమ్మకం నీవే జగనన్న'

విశాలాంధ్ర - చీడికాడ : ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పథకాలను ఈ నెల 7 నుండి 14 వరకు నిర్వహించు మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని ఎంపీపీ జయమ్మ నారాయణమూర్తి అన్నారు మండలంలోని ఖండివరం చీడికాడ శిరిజాం తదితర గ్రామాలలో వాలంటీర్ గృహశారదలు గ్రామ కన్వీనర్లతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలలోని సర్పంచులు ఎంపీటీసీలు నాయకులను కలుపుకొని ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నది లేనిది తెలుసుకోవాలన్నారు గృహాల వద్ద స్టిక్కర్లు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు సచివాలయ కన్వీనర్ ఈర్ల చైతన్య జడ్పిటిసి లాలం శారదవరలక్ష్మి జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో చికిలింత గ్రామస్తులతో ఎస్ఐ షరీఫ్ అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతు లోన్స్ ఇస్తామంటూ వచ్చే నకిలీ ఫోన్ కాల్స్ ను నమ్మొద్దు అని, తల్లిదండ్రులు తిట్టారని,పరీక్షలలో మార్కులు తగ్గాయని,ఇతర కారణాలతో పంతాలకు పోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దని తెలిపారు, అలాగే లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని తెలిపారు,మైనర్లు వాహనాలు నడిపి ఎవరైనా ప్రమాదానికి గురిచేస్తే శిక్ష తల్లిదండ్రులు అనుభవించాల్సింటుదని తెలిపారు.

చోడవరంలో చిత్ర కళానిలయం స్థాపనకు ఎమ్మెల్యే హామీ

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం కళలకు పుట్టినిల్లు అని, చిత్ర కళా నిలయం ఏర్పాటుకు అన్ని విధాలా సహకరిస్తామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ హామీ ఇచ్చారు. ఈ మేరకు చిత్ర కళా నిలయం వ్యవస్థాపకులు, కార్యదర్శి డ్రాయింగ్ టీచర్ సూర్య నారాయణ, ఫోరమ్ ఫర్ బెటర్ వ్యవస్థాపకులు ఆర్క్ ప్రసాద్, విశ్రాంత ఆర్జేడీ తిరుపతి రావులు బుదవారం ఎమ్మెల్యేను కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చోడవరం కేంద్రంగా అనకాపల్లి జిల్లా స్థాయిలో ఆర్ట్స్ గాలరీ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని కేటాయిస్తామని, నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి, సహకరిస్తానని హామీ ఇచ్చారు. తక్షణమే తహశీల్దారు తో మాట్లాడి, ఆర్ట్ గేలరీకు 10 సెంట్లు స్థలం కేటాయించవలసిందిగా ఆదేశించారు. ఆర్ట్ గేలరీ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి, మంచి పేరు తేవాలని కోరారు..ఈ కార్య క్రమం లో ఎంపీపీ గాడి కాసులమ్మ, గాంధీ గ్రామం సర్పంచ్ గాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. చిత్ర కళానిలయం ప్రోత్సాహానికి, సహాయానికి వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే ధనలక్ష్మిని అడ్డుకున్న ఆదివాసీ జేఏసీ

విశాలాంధ్ర - చింతూరు : బోయ, వాల్మీకీలను ఎస్టి జాబితాలో చేర్చడానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో చేసిన తీర్మానం ను నిరసిస్తూ, రద్దు చేయాలని కోరుతూ గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న ఆదివాసీలు ఈ రోజు చింతూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకుని నిరసన తెలియ చేయడం జరిగింది. అసెంబ్లీలో తీర్మానం చేసేటప్పుడు ఆదివాసీ ఎమ్మెల్యేగా ఎందుకు అడ్డుకోలేదని, ఆదివాసీల భవిష్యత్తు ను నాశనం చేస్తుంటే కళ్ళప్పగించి చూస్తున్నారా అని ఆవేదనను తెలియచేయడం జరిగింది. వెంటనే 52 జిఒను రద్దు చేయించే విధంగా పనిచేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసి నాయకులు సున్నం. వెంకట రమణ, జల్లి.నరేష్, మడివి. రాజు, సురేష్, సంకురమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

జెన్‌కో ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - జీకేవీధి : నూతనంగా నిర్మించే జెన్‌కో ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం, ఉద్యోగ భద్రత కల్పించాలని బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న తరతరాల జీవనం ఏస్తున్న ఆదివాసీ కుటుంబాలు ఇక్కడ వాతావరణంతో ముడి పడి జీవనం సాగిస్తున్నా గిరిజన కుటుంబాలు, ప్రాజెక్టు నిర్మాణంలో వారి భూములు ఇల్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. కావున ఈ కుటుంబాలను జీవనం సాగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. లేకుంటే బిజెపి తరపున భారీ ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ కన్వీనర్ రాష్ట్ర కార్యదర్శి కూడా కృష్ణారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్యవతి, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణ, పార్టీ విస్తరణ కోఆర్డినేటర్ పవన్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ఈశ్వరరావు, బిజెపి ఉపాధ్యక్షులు కిముడు ముండి, పార్టీ సెక్రటరీ తగ్గి వీరభద్రం, కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు సతీష్‌దొర, రాజ్‌కోటి పాల్గొన్నారు.

ఏపీ జెన్‌కో ఖాళీ పోస్టులను నిరుద్యోగ గిరిజన యువతకు కేటాయించాలి



విశాలాంధ్ర - సీలేరు : సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని ఏపి జెన్‌కో ఖాళీ పోస్టులను అర్హులైన స్థానిక నిరుద్యో గిరిజన యువతకే కేటాయించాలని ఏపి జెన్‌కో ఎనర్జీ ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్‌ను రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు కోరారు. బుధవారం విజయవాడ కార్యాలయంలో ఆయన్ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. స్థానిక గిరిజన జేఏసి నాయకులు సీలేరు కాంప్లెక్స్ పరిధిలో గల ఖాళీ పోస్టుల్లో స్థానిక నిరుద్యోగ గిరిజనులకు కేటాయించాలని స్థానిక అధికార్లను కోరారు. వినతిపత్రాలను కూడా అందజేశారు. అయితే స్థానిక అధికార్లు పై అధికార్ల దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. దీంతో స్థానిక గిరిజన జెఎసి రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబుకు కూడా సీలేరు ప్రాజెక్టులో ఖాళీ పోస్టులను స్థానిక గిరిజన యువతకే కేటాయించాలని ఉన్నతాధికార్ల దృష్టికి తీసుకురావాలని విన్నవించడంతో ఈమేరకు రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ రవిబాబు ఏపి జెన్‌కో ఎనర్జీ ముఖ్య కార్యదర్శి విజయానంద్‌ను కలిసి సీలేరు ప్రాజెక్టులో ఖాళీ పోస్టులను స్థానిక గిరిజనులకు కేటాయించాలని కోరారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించారని ఎస్టీ కమీషన్ రవిబాబు తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలని నిరసన

విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరి మండలము బొర్రా పంచాయతీ గేట్ వలస గ్రామంలో మంచినీటి కష్టాలతో నిత్యం స్థానిక గ్రామస్తులు వెలవెలాడుతున్నారు. బుధవారం నాడు మహిళలు మమేకమై గ్రామ సచివాలయాన్ని ముట్టడి చేసి కాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక మహిళలు మాట్లాడుతూ రోజుల తరబడి మంచినీరు దొరకక సతమత అవుతున్నామని సంబంధిత గ్రామ సచివాలయం అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని తక్షణమే మంచినీటి మరమ్మత్తులు చేపట్టి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని లేనిపక్షంలోసోమవారం నాడు కాళీ బిందెలతో అనంతగిరి మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కురిసెల అరుణ నవీన్ పిసా అధ్యక్షులు దానియాలు మాజీ సర్పంచ్ ప్రసన్నకుమార్ వార్డ్ నెంబర్ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రావ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చోడవరం : మండలంలోని లక్కవరం గ్రామ సర్పంచ్ శీర0 రెడ్డి వెంకటరమణ (శ్రీను) అధ్యక్షతన బుదవారం దివంగత మహానేత డాక్టర్ బాబూ జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు మూర్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట రమణ మాట్లాడుతూ స్వర్గీయ జగజ్జీవన్ రావ్ చరిత్ర కోసం తెలుసుకోవాలని ఈ దేశం కోసం ఆయన ఎన్నో సేవలందించారని అన్నారు. మహా నేత జన్మదిన వేడుకలు ఘనంగా జరగటానికి యువకుల ముందుకు రావాలన్నారు. యువజన సేవా సంఘ సభ్యులు గ్రామంలో ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.